ANDHRA BHOOMI
SECUNDERABAD ANDHRA PRADESH

Grams "BHOOMI"
Phone: Editorial—72127
Office: Three Lines—72126

Regd. No. H/SD-6

ఉదయం •

Largest Circulated Telugu Daily Published From The Capital

ప్రదర్శన—అమ్మకం
(ఉదయం 10 నుండి రాత్రి 8 గంటల వరకు)
అబిడ్స్ వస్త్రాల పేవరిట్ గ్రీన్ బ్లేస్ క్యాప్ కా పొండ్ : గార్మెంట్స్ ఎదుట, హైదరాబాదు వద్ద ప్రముఖ కాంచనపురం, నంగనూరు పిల్లల, ఆడ పిల్లలు రకరకాల మరియు పెద్ద రకాలు అమ్మిస్తాయి.
ఒక పర్యాయం విచ్చేయండి!
నిర్వహణ
శ్రీ రాధా సిల్క్ శారీస్

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరా శాస్త్రి

సూటింగులు, షర్టింగులు,
చీరెలు
ఇంకా డ్రెస్సుల అవసరాలకు
విచ్చేయండి
ఛోటాయ్ ట్రేడింగ్ కంపెనీ
బాట్లీ బోయ్ ఆఫీసు ఎదుట, పత్తర్‌గట్టి, హైదరాబాద్
ఫోన్ - 41482
సాధన ప్రత్యేక షోరూమ్
ఒక్కటైన మిల్స్ ప్రైవేటు లిమిటెడ్, బాంబే

సంపుటి : 14 సంచిక 338 • సికిందరాబాద్ 14—9—1974 శనివారం • 4 పేజీలు : 18 పైసలు

భారత పాకిస్తాన్ ప్రతినిధివర్గాలమధ్య దాదాపు ఒప్పందం కుదిరినట్లు సూచన

తంతి, తపాలా, ప్రయాణ సౌకర్యాల పునరుద్ధరణపై నేడు సంయుక్త ప్రకటన

షేక్ అబ్దుల్లా రేపు ఢిల్లీకి పయనం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 18 (పి టి ఐ)

జమ్మూ కశ్మీర్ ప్రధాని షేక్ అబ్దుల్లా తనకూ, కేంద్ర నాయకులకు మధ్య జరుగుతున్న చర్చలసందర్భంగా, ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీతో మాట్లాడడం కోసం షేక్ అబ్దుల్లా న్యూఢిల్లీ రేపు కొంటారు. పెరిసెడ్ ప్రధాన నాయకుడు మీర్జా అఫ్జల్ బేగ్ కూడా అయన వెంట ఉంటారు.

దేశవ్యాప్తంగా సహాయ నిరాకరణోద్యమానికి లోక్‌దళ్ యోచన

న్యూఢిల్లీ సెప్టెంబర్ 18 (పిటిఐ)

ఇటీవల అనర్హతకు గురైన భారతీయ లోక్ దళ్ పక్షం తమకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా సహాయ నిరాకరణోద్యమాన్ని నిర్వహించదలచుకున్నదని పార్టీ జాతీయ కార్యదర్శి సత్యదేవ్ శ్రీ రాజ్‌నారాయణ్ రేపు పత్రికా ప్రతినిధులకు చెప్పారు.

పక్షుల తరఫున సహాకరణోద్యమాన్ని ఈ ఉద్యమంలో భాగంగా జరుగుతుందని ఆయన అన్నారు.

అస్సామాబాద్, సెప్టెంబర్ 18 (పి టి ఐ)

భారత పాకిస్తాన్ దేశాల మధ్య గోపాలా దెలికమ్యూనికేషన్, రవాణా సౌకర్యాల పునరుద్ధరణకు సంబంధించి ఉభయ దేశాల అధికారుల మధ్య నేడు చర్చలు ఒప్పందం కుదిరినది

1965 సంవత్సరం యుద్ధం తర్వాత అంతటి మాదిరిగా ఉండిన ఈ సౌకర్యాలు 1971 యిరవై తర్వాత పూర్తిగా అంతరించాయి.

ప్రధానమంత్రి శ్రీ జుల్ఫికార్ అలీ భుట్టో పాకిస్తాన్ ప్రతినిధి వర్గానికి నాయకత్వం వహిస్తున్న శ్రీ కేశర్ సింగ్ నేతృత్వంలో ఈ నివేదికను సూచనగా చెప్పారు. పాకిస్తాన్ పరిపాలన కార్యదర్శి శ్రీ ఆజాం షాహితో ఇతనికి నేడు మరోసారి చర్చలు జరిపారు.

గంటన్నర సేపు జరిగిన చర్చల అనంతరం శ్రీ ఆజాం షాహి కూడా శ్రీ కేశర్ సింగ్ పత్రికలకు ఇచ్చిన వివరణలు చెప్పారు.

నేడు పదిన్నర గంటల సేపు చర్చలు జరిపిన మూడు సంఘాలు తమతమ పరిధిని పరిధులకు నివేదికలను సమర్పించారు.

రేపు సంయుక్త ప్రకటన పై సంతకాలు జరుగుతాయని కూడా శ్రీ కేశర్ సింగ్ సూచించారు.

శ్రీ కేశర్ సింగ్ నేడు పదాని తుల్లోను కూడా కలుసుకొని గంటకు పైగా ఉభయ దేశాలకు సంబంధించిన సమస్యలను గురించి చర్చలు జరిపారు.

కొంత సేపు తరువాత జరిపిన కూడా చర్చలకు హాజరైనారు. ఇతడు మరో 4 గంటల పాటు సేపు తుల్లోతో కేశర్ సింగ్ ఒక్కడే మాట్లాడారు. విమానయానాలు గురించి వాణిజ్య వాణిజ్యం సాంస్కృతిక విజ్ఞానశాస్త్ర సమాచారాలను ఒక దేశం మరొక దేశానికి పంపడం మొదలైన విషయాలను గురించి శ్రీ కేశర్ సింగ్ చేసిన ప్రతిపాదనలకు భుట్టో అనుకూలంగానే మాట్లాడినట్టు తెలుస్తున్నది.

ఎస్. డి. శర్మ, దీక్షిత్‌తో వెంగళరావు చర్చలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 18 (పి టి ఐ)

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేడిక్కడ కాంగ్రెస్ అధ్యక్షుడు శంకర్ దయాళ్ శర్మ, కేంద్ర హోంమంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్‌లతో విడివిడిగా చర్చలు జరిపారు.

ఈ మంత్రి చర్చల వివరాలు, పార్టీ అధ్యక్షుడు ఎన్నికను గురించి శ్రీ వెంగళరావు చర్చించినట్లు తెలుస్తున్నది.

భద్రాచలం దేవస్థానం సిబ్బందికి ప్రభుత్వ స్కేళ్లు మంజూరు

భద్రాచలం, సెప్టెంబర్ 18 (పి టి ఐ)

భద్రాచలంలోని శ్రీ సీతారామ చంద్ర స్వామి దేవస్థానం సిబ్బందికి ప్రభుత్వం నిర్ణయించిన స్కేళ్ళు వర్తింపజేయడం జరిగినట్లు మంజూరు చేశారు.

దేవస్థానం అసుబోర్డు నేడు అధ్యక్షుడు శ్రీ ఆలూరి మూర్తిరాజు అధ్యక్షతన సమావేశమై ఈ నిర్ణయం తీసుకున్నది.

కొత్త జీతాల స్కేలు వెంటనే అమలులోకి వస్తాయి.

స్వామివారి ఎదుట పవిత్రోత్సవ కార్యక్రమాలకు హాజరుకావడానికి ఉస్తుబోర్డు రాజమండ్రి చెందిన సంగీతవిద్వాంసుడు శ్రీ వల్లా కృష్ణమూర్తి శాస్త్రిని నియోగించింది.

ఎస్. డి. శర్మ, దీక్షిత్‌తో వెంగళరావు చర్చలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 18 (పి టి ఐ)

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేడిక్కడ కాంగ్రెస్ అధ్యక్షుడు శంకర్ దయాళ్ శర్మ, కేంద్ర హోంమంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్‌లతో విడివిడిగా చర్చలు జరిపారు.

ఈ మంత్రి చర్చల వివరాలు, పార్టీ అధ్యక్షుడు ఎన్నికను గురించి శ్రీ వెంగళరావు చర్చించినట్లు తెలుస్తున్నది.

కృష్ణాజలాల పంపిణీ:

కర్ణాటక వైఖరిపై వాపేలాల విమర్శ

ఆంధ్రభూమి విలేకరి

హైదరాబాదు, సెప్టెంబర్ 18

కృష్ణా జలాల ట్రిబ్యునల్ అవార్డు కింద నీళ్లూ పంచవోయిన ఆంధ్ర ప్రదేశ్ పట్టుకు మూగనోముపట్టగా, కర్ణాటక రాష్ట్రం ట్రిబ్యునల్ సమావేశాలనుండి బాయికాట్ చెయ్యడం అర్థంలేని దురదృష్టకరమని నాగార్జునసాగర్ ఆయకట్టుదారుల సమితి కన్వీనర్ శ్రీ లాలాల్ గోపాల కృష్ణయ్య నేడు ఇక్కడ జరిగిన పత్రికా ప్రకటనలో వెల్లడించారు.

ట్రిబ్యునల్ సత్యాలకు తగ్గట్టుగా ఉండాలంటే, తనకు అనుకూలంగా ట్రిబ్యునల్ పై ఒత్తిడి కొనితీసుకొనడానికి కర్ణాటక యత్నించడమేనని శ్రీ గోపాలకృష్ణయ్య అన్నారు.

తమకు స్టాటికి కేటాయించిన 505 టి.ఎం.సి. మనపుడుగులు నీటిని వినియోగించుకోవడానికి కర్ణాటక ప్రభుత్వం పదిపదిహేళ్ళదాకా ఆగ అవకాశాన్ని వదిలివుచ్చినదని పేర్కొంటూ, కృష్ణానదీ జలాలను జాతీయ సంపదగా కర్ణాటక గుర్తించడం అవసరమని ఆయన వెల్లడించారు. కర్ణాటక ప్రభుత్వం ఇతర రాష్ట్రాలతో కలసి నదీ సమస్యల పరిష్కారాలు జాతీయ ప్రయోజనాల దృష్టితో కృష్ణా జలాల వినియోగం విషయంలో నిర్మాణాత్మక వైఖరి అవలంబించాలని ఆయన సూచించారు.

డాక్టర్ కె. ఎల్. రావు అంతర్జాతీయ న్యాయం సు పనిచేసి ఇంజనీరు అయినా రాజకీయవాదికాదు. రాజకీయవాదులు తానే ప్రభుత్వమూ కాని అయనను బలవరచడంలేదు అని శ్రీ గోపాలకృష్ణయ్య తమ ప్రకటనలో చెప్పారు.

నాగార్జునసాగర్ కెనాల్స్ నిర్మాణాన్ని గురించి గత్రిన వెలరిలేనందున, కర్ణాటక ప్రతిపాదనలు సమర్థన వెలారకరమని ఆయన అన్నారు.

నాగార్జునసాగర్ ప్రాజెక్టు పూర్తయిన హైదరాబాద్ రాష్ట్ర ప్రభుత్వం, ఉమ్మడి మద్రాసు రాష్ట్ర ప్రభుత్వం ఉమ్మడి కృషితో 1952 సంవత్సరంలో, పథకానికి శంకుస్థాపనం అమోదం తెలిపినది. ప్రాజెక్టు అంచనాలను కమిటీ నివేదిక అధ్యయనం చేసి సమర్పించిన మీదట అనుమతి మంజూరు చేశారు. కెనాల్స్ నిర్మాణం తరువాత నాగార్జునసాగర్ కు లభిస్తున్నట్టు చెప్పడం నాలా దురదృష్టకరమని అన్నారు. ఎంత హీనంగా లెక్కవేసినప్పటికీ కృష్ణా నదిలో ప్రవహించే నీటిలో 75 శాతం 2060 శతకోటి మనపుడుగులు సమానమని మూడు రాష్ట్రాలు ఒక అంగీకారానికివచ్చి ట్రిబ్యునల్ ఎదుట ప్రతిపాదించాయి. కృష్ణా నది ప్రవాహంలో సగటున 1090 శతకోటి మనపుడుగులకు సమానం కెనాల్స్ నిర్మాణం తరువాత నాగార్జున సాగర్‌లో నీళ్ళ దేయాలం నీరు వరకూ 192 శతకోటి మనపుడుగులు మాత్రమే అవుతుంది. నదీ ప్రవాహంలో ఇరవై శాతం నీళ్ళు తక్కువే అని శ్రీ గోపాలకృష్ణయ్య వివరించారు.

కర్ణాటక రాష్ట్రం లోగడ తప్పులు చేసి నదీ జాలి పరజాలాల నుండి తప్పించుకొనే ఉద్దేశంతో ఇప్పుడు ట్రిబ్యునల్ పై నిందమోపుతున్నదని ఆయన ఆరోపించారు.

కృష్ణానదీ జలాల పంపిణీకి సంబంధించి మహారాష్ట్రతో కర్ణాటక ప్రభుత్వ ఉత్తర ప్రత్యుత్తరాలను ప్రస్తావించి, కర్ణాటక ప్రభుత్వంలోకి వైపు 1951 సంవత్సరం ఒప్పందాన్ని కాదంటూ, మరోవైపు లీజ్‌ప్యూక్తు కేటాయించినట్లుగా 48 శతకోటి మనపుడుగుల నీటిని తమకు కేటాయించాలని కోరుతున్నదని, కోయనా రిజర్వాయర్ నిర్మాణాన్ని వ్యతిరేకించడంద్వారా నీటిని మహారాష్ట్రకు దక్కకుండా చేసినదని ఇప్పుడు ట్రిబ్యునల్‌ను నిందిస్తున్నదని శ్రీ గోపాలకృష్ణయ్య విమర్శించారు.

శ్రీ కేశర్ సింగ్ నేడు పదాని తుల్లోను కూడా కలుసుకొని గంటకు పైగా ఉభయ దేశాలకు సంబంధించిన సమస్యలను గురించి చర్చలు జరిపారు.

కొంత సేపు తరువాత జరిపిన కూడా చర్చలకు హాజరైనారు. ఇతడు మరో 4 గంటల పాటు సేపు తుల్లోతో కేశర్ సింగ్ ఒక్కడే మాట్లాడారు. విమానయానాలు గురించి వాణిజ్య వాణిజ్యం సాంస్కృతిక విజ్ఞానశాస్త్ర సమాచారాలను ఒక దేశం మరొక దేశానికి పంపడం మొదలైన విషయాలను గురించి శ్రీ కేశర్ సింగ్ చేసిన ప్రతిపాదనలకు భుట్టో అనుకూలంగానే మాట్లాడినట్టు తెలుస్తున్నది.

సి.ఐ.ఎ చర్యలు ఇందిరాగాంధీ అనుమానాలను ధ్రువపరుస్తున్నవని మొయినిహాన్ వ్యాఖ్య

న్యూయార్క్, సెప్టెంబర్ 18 (పి టి ఐ)

భారతదేశం పట్ల అమెరికా విధానంపై ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ వ్యక్తం అవుతున్న అనుమానాలు నిజమేనని తేలుతున్నాయి. అల్లర్లకు పాల్పడే సి.ఐ.ఎ. కార్యకలాపాలపై జరిపిన పరిశీలన సందర్భంలో దుర్వినియోగాలు జరిగాయని, భారతదేశంలోని అమెరికా అధికారులు తేలిపారని మొయినిహాన్ పేర్కొన్నారు.

అమెరికా విదేశాంగ శాఖ అధికారి డాక్టర్ హెన్రీ కిసింజర్ ఇచ్చిన సమాధానాలు ఇందిరాగాంధీ అనుమానాలు నిజమేనని తేలుతున్నాయి. ఆమెకు అమెరికా ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని ఆమె అన్నారు. అమెరికా ఒక దేశం అంతర్గత వ్యవహారాలలో జోక్యం చేసుకోవడం అన్యాయమని ఇందిరాగాంధీ వ్యక్తపరచిన అభిప్రాయాన్ని అమెరికా ప్రభుత్వం అర్థం చేసుకుంటుందని ఆశిస్తున్నట్టు కిసింజర్ అన్నారు. ఇందిరాగాంధీ ఆరోపణలు నిరాధారమని ఆయన పేర్కొన్నట్టు న్యూయార్క్ టైమ్స్ పత్రిక వెల్లడించింది.

మొయినిహాన్ విలేకరులతో మాట్లాడుతూ, అమెరికా ప్రభుత్వం ఇందిరాగాంధీ ప్రతిపాదించిన ప్రతిపాదనలపై జరిపిన చర్చలు సంతృప్తికరంగా ఉన్నాయని అన్నారు.

ఇందిరాగాంధీ ఆరోపణలు నిరాధారమని ఆయన అన్నారు.

వచ్చే వారంలో కిసింజర్ ఢిల్లీ పర్యటనలో సి.ఐ.ఎ. కార్యకలాపాలను గూర్చి కూడా చర్చ రావచ్చునని తాను భావిస్తున్నట్టు మొయినిహాన్ వెల్లడించారు.

భవన నిర్మాణాలకు సిమెంటు వాడకంపై త్వరలో పరిమితులు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 18 (పి టి ఐ)

భవనాల నిర్మాణంలో సిమెంటు ఉపయోగంపై పరిమితులు విధించడానికి తగినచర్యలు గైకొనాలని కేంద్రప్రభుత్వాలకు రాష్ట్ర ప్రభుత్వాలను కోరనున్నది.

నేడు జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో పెట్రోలు నిర్ణయించినట్టు తెలుస్తున్నది.

పదవి విరమణచేసిన న్యాయమూర్తులకు లభించే ప్రయోజనాలను మరుగు పరచడం కోసం న్యాయ మంత్రిత్వ శాఖ తర్వాత పతిపాదనపై చర్చ జరిపినట్టు తెలుస్తున్నది. అయితే ఈ విషయాన్ని మరికొంత పరిశీలించవలసి ఉన్నందున పరిష్కారమూ గైకొనలేదు.

అన్యోన్యత్వ నిధుల చట్టం సవరణ బిలుపై జాయింట్ సెలెక్ట్ కమిటీని నియమించిన మంత్రి వర్గం ఆమోదించినది. పార్లమెంటు శీతాకాల సమావేశాలలో ఈ బిల్లు చర్చకు రాగలదని భావిస్తున్నారు.

హిందూమహాసముద్ర ప్రాంతంలో అమెరికా నౌకల సంఖ్య పెరుగుదల

వాషింగ్టన్, సెప్టెంబర్ 18 (రాయిటర్)

1973లో సత్యమానియా యుద్ధం జరిగినప్పటి నుండి హిందూమహా సముద్రంలో సంచరించినప్పుడు అమెరికన్ యుద్ధ నౌకల సంఖ్య ఎనిమిది రెట్లు పెరిగిందని అమెరికా నౌకా దళం అధికారులు తెలిపారు.

పశ్చిమాసియా యుద్ధానికి ముందు పది నెలల కాలంలో ఆరు యుద్ధ నౌకలే హిందూ మహాసముద్రంలో సంచరించాయనీ, ఆ తరువాత పది నెలల కాలంలో 47 యుద్ధ నౌకలు సంచరించాయని సెనెట్ విచారణలో నౌకాదళ అధికారులు తెలిపారు.

దేశంలో మరో మూడు ప్రాంతీయ కంప్యూటర్ కేంద్రాల ఏర్పాటు

హైదరాబాద్, సెప్టెంబర్ 18 (పి టి ఐ)

జాదవపూర్‌లో ఇప్పటికున్న కంప్యూటర్ కేంద్రం కాకుండా ఢిల్లీ, బొంబాయి, బెంగుళూరు నగరాలలో మూడు ప్రాంతీయ కంప్యూటర్ కేంద్రాలను నెలకొల్పనున్నట్టు విశ్వవిద్యాలయాల గ్రాంట్ల సంఘం అధ్యక్షుడు డాక్టర్ కంకణ్ నారాయణ్ నేడు ఇక్కడ తెలియజేశారు.

కంప్యూటర్లకు ఉపయోగించే ఐ ఎస్ ఎస్ ఐ.సి. అనే సాంకేతిక భాషపై ఇక్కడ రెండు రోజుల దర్శనోపాధ్యాయులకు మాట్లాడుతూ ఆయన పైవిధంగా తెలిపారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ శ్రీ నరోత్తమరెడ్డి నేడు లాంఛనంగా ఈ గోష్ఠిని ప్రారంభించారు.

పాలెకరి కాలేజ్ ఈ సదస్సు జరుగుతుంది.

ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఇండియా లిమిటెడ్ శ్రీ ఎస్. కె. విశ్వనాథన్ తమ ప్రసంగంలో కంప్యూటర్లను ఉపయోగించి ఎక్కువ ఉత్పత్తి ఎలా సాధించగలమో వివరించారు.

రాష్ట్రంలో 248 గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరాకై ప్రాజెక్టులు

గ్రామీణ విద్యుదీకరణ కార్పొరేషన్ నుండి 90 లక్షలమేర రుణ సహాయం

హైదరాబాదు, సెప్టెంబర్ 18 (పి టి ఐ)

రాష్ట్రంలో 248 గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరాకు సంబంధించిన పథకాలకు, గ్రామీణ విద్యుదీకరణ కార్పొరేషన్ 90 లక్షల రూపాయలమేర రుణ సహాయం లభించబడింది.

ఈ సొమ్ము పాలకుర్తి, పాలకుర్తి, పాలకుర్తి,

పంచాంగం

శనివారం—సెప్టెంబర్ 14

స్వస్తిశ్రీ చాంద్రమాన ఆనందనామ సంవత్సర అధికభాద్రపద కృష్ణ తృతీయ దశ మధ్యాహ్నం గం. 8.14 నిముల వరకు తదుపరి చతుర్థశి ఆశ్లేష ఉదయం గం 9.20 నిముల వరకు. తర్వాత మఘ వర్జ్యం సాయంత్రం గం. 7.58 నిముల నుండి గం 9.28 నిముల వరకు

ఉదయము ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ స్వేచ్ఛలేవన్నకూ, గృహ వసతియందు మార్పులకూ శుభము

మధ్యాహ్న సాయం సమయములు వ్యాపారపు ఒప్పందములకూ, గృహములు భూములు కొనుగోలు చేయుటకూ, ఐహిక రంగ పథములకూ శుభము.

వ్యాపార రంగం:- పెండి బంగారములు స్థానం క్షేత్ర చుతాతత్వముగా నుండును మూనెలు, మూనెగింజలు, పత్తి, ఖనిజవాణిజ్య హెచ్చును.

ఆంధ్రభూమి

శనివారం, సెప్టెంబర్ 14

పాలకుల ప్రత్యేకత

వార్తాపత్రికలో ఒక శీర్షిక: "ఆహార పరిస్థితిపట్ల కేంద్రం ఆందోళన":- ఇది ఏరోజువార్త: ఎప్పటిదైనా కావచ్చు:- ఇంచుమించు ప్రతిరోజు ఆశీర్షికతో వార్త ప్రచురించవచ్చును:- క్రిందటి నెలదైనా, ఆ క్రిందటి నెలదైనా కావచ్చును:- రాబోయే మాసాల్లో కూడా ఆ శీర్షిక అనుదినం ఉపయోగిస్తుంది:- మన దేశంలో ఏ పరిస్థితిలోనూ మార్పురాదు:- అవి నానాటికి దిగజారుతాయిగాని మెరుగుపడవు:- అంచేత కేంద్రం మాత్రం ఏంచేస్తుంది: పరిస్థితుల్ని చూస్తూ ఉంటుంది:- ఆందోళనప్రకటిస్తూ ఉంటుంది. ప్రతి రంగమూ ప్రభుత్వం అదుపుతప్పింది:- అదుపులో పెట్టాలనే అభిలాషకూడా కేంద్రానికి లేదు:- విషమిస్తున్న పరిస్థితులకు అడుగడుగునా ప్రభుత్వానికి సాకులు దొరుకుతాయి:- దేశంలోని కష్టాలన్నింటికీ నిన్న మొన్నటివరకూ రెండు సాకులు చెబుతూ వచ్చేది:- బాంగ్లాదేశ్ శరణార్థులభారం 1971 యుద్ధం: అతివాదకంవల్ల ఆ సాకులు రెండూ ఆరిగి పోయాయి:- ఇవాళ ఆహారసమస్య తీవ్రతకు కారణమేమిటి: సాకు ఉండనే ఉంది:- వర్షాలు పడలేదు:- అనావృష్టి వస్తేపాపం ప్రభుత్వం ఏంచేస్తుంది: ఇదొకసాకు:- దీని పేరు చెప్పి చాలా సమస్యలు తప్పించుకోవచ్చు:- సజావైన వర్షపాత మన్నది ఎన్నడూ ఏ దేశంలోనూ ఉండదు:- దామాషాకు 20 శాతం ఎక్కువ తక్కువలు ప్రతి సంవత్సరమూ వర్షపాతంలో ఉంటాయి:- అంత మాత్రాన మొత్తం దేశంలోవ్యవసాయోత్పత్తి అసవ్యసం కానక్కరలేదు:- ఇంతకూ ఈ సంవత్సరం తీవ్రమైన అనావృష్టి వచ్చిందనడం నిజంకాదు:- కావలసినదానిలో ముప్పాతికభాగం వానలు కురిశాయి:- ఆహార సమస్య తీవ్రతకు కారణాలు వేరే ఉన్నాయి - ద్రవ్యోల్బణమూ, అధిక ధరలూ వస్తువుల కొరతలూ వాటి ప్రభావం వ్యవసాయరంగంమీద కూడా గట్టిగా పడింది:- వాటన్నిటిని మరుగుపరచి అనావృష్టి చక్కటి పేర్కొనడం వంచనాశిల్పం,

ఏ కంగాన్ని చూసినా పరిస్థితులు దినదినానికి క్షీణిస్తున్నాయి:- ప్రతిదీ అదుపుతప్పింది అనికితిళకులు విజృంభిస్తున్నాయి - ద్రవ్యోల్బణమూ అధికధరలూ ఎంచగొండతనమూ సస్యాల ఎగవేతా ధాన్యం అక్రమనిల్వలూ ఇవన్నీ దినదినం ప్రవర్ధమానంగా పెరుగుతున్నాయి - పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో తీవ్రమైన కరువు వచ్చింది అక్కడి ప్రభుత్వ ప్రకటనల ప్రకారం ఏడు జిలాలలో కరువు తాండవించి ఒక కోటి 20 లక్షల ప్రజలు అన్నార్తులుగా అలమటిస్తున్నారు:- మొత్తంరాష్ట్రంలో మూడోవంతు ప్రజలకు కనీసం వారానికి ఒక్కసారైనా తిండిలేదని సాక్షాత్తూ ముఖ్యమంత్రిగారే సెలవిచ్చారు:- అంత కరువు ఎలా వచ్చింది: ఈ ఏడాది అక్కడ 80 లక్షల టన్నుల బియ్యం పండింది:- రాష్ట్రానికి కావలసింది 80 లక్షలటన్నులు. 10 లక్షల టన్నులు కేంద్రం సరఫరాచేసింది:- అనగా కొరత 10 లక్షల టన్నులుమాత్రమే:- ఎనిమిదోవంతు కొరత సగం రాష్ట్రాన్ని కరువుకు ఎలా గురిచేసింది: కారణం అక్కడ ఆహార మంత్రిగారే చెప్పారు పశ్చిమ బెంగాల్‌లోని మిల్లర్లూ బారీ-భూస్వాములూ నల్లధనం వ్యాపారులూ ఏకమైఒకకూటంగా ఏర్పడి 100 కోట్ల రూపాయల నల్లధనం పెట్టుబడిపెట్టి మొత్తం తిండిగింజల్ని కొనిదాచేసారట:- అదీ సంగతి.- ప్రభుత్వం ఏం జేయగలదు: ఇంకేమి చేతగాక ఏడు జిల్లాలలో కొన్ని చోట్ల గంజి కేంద్రాలు తెరిచి అన్నార్థులకు ఖిచ్డీకు గంజి పోస్తున్నారట:- అంతేగాని 100 కోట్ల రూపాయల తిండిగింజల్ని దాచేసిన బ్లాక్‌మార్కెట్లో విక్రయిస్తున్నవాళ్ళ జోలికి పోవడం లేదు:- పశ్చిమబెంగాల్ పోలీసులాళలో కొందరు ఆ బ్లాక్ మార్కెటు వర్తకుల్ని కాపాడుతున్నారట:- ప్రభుత్వం నిస్సహాయంగా చూస్తున్నది:- కరువు బాధితులపట్ల సానుభూతి ప్రకటిస్తున్నది.

ఆహారధాన్యాల్ని అక్రమంగా దాచేస్తున్న వాళ్ళజోలికిపోవడం కుదరదు:- పన్నులు ఎగవేసి అపరంతంగా నల్లధనం కూడబెడుతున్నవాళ్ళ జోలికి పోవడం అంతకంటే కుదరదు:- అంచేత ఈ సమస్యలన్నీ ఇలా ఉండవలసిందే:- కడచిన 8 మాసాలలోనూ దేశం మొత్తంమీద ఆహారం పన్ను అధికారులు 800 దాడులు జరిపి కొద్దో గొప్పో నల్లధనం పట్టుకున్నారని కేంద్ర ఆర్థికశాఖ ప్రైవేట్ మంత్రి శ్రీ కె. ఆర్. గణేశ్ గారు మొన్ననే బెంగుళూరులో వెల్లడించారు:- అనగా దామాషాన ఒకొక్క రాష్ట్రంలో నెలకు ఒక దాడి జరిగిందన్న మాట:- కొండను త్రవ్వి ఎలుక కనుపట్టినసామెతను శ్రీ గణేష్ గారు సార్థకం చేస్తున్నారు:- ఇదొక్క విశేషం:- ఒక అసామి ఇంటిమీద దాడిచేశారనుకుందాం:- అంతరకే ప్రభుత్వం వెల్లడిస్తుందిగాని ఆ పైన ఏమి జరిగిందో ననేమీరా చెప్పదు:- అంతా పరమ రహస్యం:- ఇంతవరకూ నిందితులలో ఒక్కరికైనా శిక్షపడిన దాఖలా ఎక్కడాలేదు:- లాంఛనప్రాయమైన ఈ దాడులతతంగం పట్ల ప్రజలకువిశ్వాసం సన్నడిపోతోందిః- ఇదంతా ప్రజల్ని మభ్య పెట్టడానికి జరుగుతున్న నాటకం తప్ప నల్లధనాన్ని బయటికి తీయాలనే సంకల్పం ప్రభుత్వానికి ఏకోశానా లేదు:- సమస్యలనేవి ప్రతిదేశంలోనూ ఉంటాయి:- అయితే బాధ్యతాయుతమైన ప్రభుత్వాలు అవి నీతిని అరికట్టడానికి కొంతవరకైనాఇతశుద్ధితోకృషిచేస్తాయి:- ఇక్కడ మన పాలకులు అనుసరిస్తున్న సంప్రదాయం అందుకు పూర్తిగా భిన్నమైనది అన్నిరకాల అవినీతుల్ని చూసీ చూడనట్లు ఊర్కొని వాటిని పెరగనివ్వడం మన పాలకుల పాలసీ:- సమస్యలు అనంతంగా పెరుగుతూంటాయిగానిఏ ఒక్కటీ పరిష్కారం కాదు - అదే మన పాలకుల ప్రత్యేకత:- సంయమ విద్రోహులు యథేచ్ఛగా ప్రవర్తిస్తుంటారు:- కొట్లాది ప్రజల్ని పీల్చి పిప్పిచేస్తుంటారు:- ప్రభుత్వానికి అంతులేని అధికారాలు ఉన్నాయిగాని సంయమ విద్రోహుల్ని అరికట్టడానికి ఇచ్చుడున్న అధికారాలు చూపవని ప్రభుత్వం సాకు చెబుతూంటుంది - వీరవర్గానికు అలవటినీయడానికి మాత్రం అధికారాలకు తొరతలేదు:- సమస్యలు ముదిరిపోయి ప్రజలు అల్లాడిపోతూ ఉంటే ప్రభుత్వం అదనపాతదనం ఆందోళన ప్రకటిస్తూంటుంది... అంతటితో ఆగకుండా బాధ్యత తీరినట్లు నేరుగా చూపేసుకొంటుంది:- సమస్యలు అధికమవుతూ వస్తున్నాయనికి అంతమనేదిలేకుండా ఉండేలా చూడడానికి ప్రభుత్వం ఈ రకంగా పరిశోధన జేస్తున్నది

ఉద్యమాల్లో కలసిరావాలని మార్క్సిస్టులకు చండ్రఆహ్వానం

విజయవాడ, సెప్టెంబర్ 18 (పిటిఐ).

అపారధాన్యాలను ఇతర నిత్యావసరాలను అక్రమంగా అక్రమనిల్వలేసుకున్న దోపిడీదార్లపైదన్నుండి బలవంతంగా స్వాధీనం చేసుకొని తక్కువధరకు విక్రయించడానికి ప్రభుత్వం ప్రస్తుతం అనుసరిస్తున్న విధానాలను మార్చుకొనేటట్లు ప్రభుత్వంపై ఒత్తిడితేయడానికి దామోదర పక్షస్వాతంత్ర్యశక్తులనైక్యకావాలన్న మార్క్సిస్టు పార్టీ పిలుపుపట్ల మితవాద కమ్యూనిస్టు పార్టీ ప్రధానకార్యదర్శి శ్రీ చండ్రరాజేశ్వరరావు హర్షం ప్రకటించారు.

మార్క్సిస్టుపార్టీ ఇచ్చిన పిలుపు మితవాద అభివృద్ధి నిరోధక పార్టీలతో కలసికట్టుగా అక్రమనిల్వదార్లకు వ్యతిరేకంగా బూటకపు పోరాటం సాగిస్తున్నదనీ శ్రీ చండ్రరాజేశ్వరరావు ఒక పత్రికా ప్రకటనలో అన్నారు

మితవాద కమ్యూనిస్టుపార్టీ నాయకుడు శ్రీ చండ్రరాజేశ్వరరావు అక్రమనిల్వలను వెలికి తీయడానికి తమపార్టీ సాగించిన పోరాటాలనుగురించి ఇప్పుడు సాగిస్తున్న పోరాటాన్ని గురించిత పత్రికలలో పేర్కొంటూ, మార్క్సిస్టు పార్టీ అధ్యక్షుడు దేశంలో ఇంతవరకు ఎక్కడనూ ఇటువంటి పోరాటాలు సాగాయా చెప్పాలనిమార్క్సిస్టు నాయకులను సవాల్ చేశారు ఈపరిస్థితులో తమ పార్టీ కేవలంనోటిమాటల్లోనే ప్రభుత్వ ప్రతివ్యతిరేక విధానాలను విమర్శిస్తున్న

బంజారాల సంక్షేమానికి తెలంగాణలో కృషి జరుగలేదని విమర్శ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబర్ 18

తెలంగాణ ప్రాంతంలోని బంజారాలను సాంఘికంగా, ఆర్థికంగా, విద్యా విషయకంగా అభివృద్ధి పరచడానికి గిరిజన సంక్షేమశాఖ ఎట్టి పథకాలను తయారు చేయడంగాని అమలుపరచడం కాని చేయలేదని కొన్ని హాస్టల్స్‌ను బాగుకాని బాగుకకాని ఇక్కడ అక్కడ ఏర్పాటు చేశారని రాష్ట్ర బంజారా కాంగ్రెస్ అధ్యక్షులు విధాన పరిషత్సభ్యుడు జి. అమర సింగ్ రాథోడ్ నేడు విమర్శించారు.

ఒక పత్రికా ప్రకటనలో అయన ఆంధ్ర ప్రాంతంలో బంజారాలు సుగాలీలు షెడ్యూల్డు తెగలవారికివలె పూర్తి ప్రయోజనాలను సౌకర్యాలను పొందుతున్నారని తెలంగాణ ప్రాంతంలో ఉన్న ఈ గిరిజన తెగలకు అట్టి సమపాయాలు సౌకర్యాలు కలిగించలేదని తెలిపారు

ఒకే రాష్ట్రంలోని రెండు ప్రాంతాలలో నివసించే ఒకతెగవారిని భిన్నమైనవిధంగా చూడటం వివక్షతను ప్రదర్శించడంవల్ల తెలంగాణలోని బంజారాలు సుగాలీలు చాలా వెనుకబడి ఉన్నారని రాథోడ్ పేర్కొన్నారు

తెలంగాణలోని ప్రతిశిలలో అమాయకులు, నిరక్షరాస్యులు, భీరువారైన ఈ బంజారాలను గ్రామ పటేల్, పట్వారీలు, కరణం, పోలీసుపటేల్, పోలీస్ అధికారులు జలగలవలె పీల్చిపేస్తున్నారని అయన ఆరోపించారు

తమ సేద్యపు భూముల విషయంలో బంజారా రైతులు అధికభాగం గ్రామాధికారులదయాదాక్షిణ్యాలపై ఆధారపడవలసి ఉంటుందని, బంజారా రైతులను వారి భూములనుండి వేడికలో లెయడానికి కూడా కొన్ని సందర్భాలలో ప్రయత్నాలు జరుగుతున్నాయని అయన వివరించారు.

రేపు రాష్ట్ర బంజారా కాంగ్రెస్ మహాసభ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 18

ఈ నెల 16న గాంధీభవన్‌లో జరిగే రాష్ట్ర బంజారా కాంగ్రెస్ మూడవ మహాసభకు మహా రాష్ట్ర ముఖ్యమంత్రి వి పి నాయక్ ప్రారంభోత్సవం చేస్తారు రాష్ట్ర ముఖ్యమంత్రి జె. నాంగళరావు ఈ సభకు అధ్యక్షతవహిస్తారు. రాష్ట్రంలోని బంజారా రైతులు, విద్యార్థులు, ఉద్యోగులు ఎదుర్కొనే సమస్యలను ఈ సభలో చర్చిస్తారు

విద్యార్థులలో వైజ్ఞానిక దృక్పథం ఆవశ్యకత

రాష్ట్ర విద్యామంత్రి సలహా

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 18

వైజ్ఞానిక పరిశోధనలను ప్రోత్సహించే విద్యార్థులలో వైజ్ఞానిక దృక్పథాన్ని పెంపొందించవలసిన అవసరాన్ని రాష్ట్ర విద్యామంత్రి ఎం. వి. కృష్ణారావు నేడు పేర్కొన్నారు

నారాయణఖేడ్ వద్దగల అగర్వాల్ జూనియర్ కాలేజీలో జరిగిన విద్యాశాఖాధికారి ఏర్పాటు చేసిన హైదరాబాద్ నగర పిల్లలకు పరిశోధన సమావేశాన్ని ప్రారంభించి మంత్రి పేర్కొన్నారు ఈ పరిశోధనతో విశేష అవకాశాలను గమనించుకున్నవారికి విద్యామంత్రి బహుమతులు అందచేశారు కమలాపురం పరిశోధనను విద్యార్థులకు అందచేసి వారి ప్రతిభాలను సందర్శించడంలో ఉపాధ్యాయులు ప్రదర్శించిన తపనపట్ల విద్యామంత్రి సలహా ఇచ్చారు

ఈ సమావేశానికి వైజ్ఞానిక పరిశోధన కమిటీ అధ్యక్షులు అనంతపురంలోని గవర్నమెంటు కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. రామకృష్ణ అధ్యక్షత వహించారు. రాష్ట్ర విద్యాశాఖ సంచాలకులు డి. కృష్ణారావు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎ. ఎస్ శర్మ కృతజ్ఞతలు తెలిపారు.

17న నగరంలో విశ్వకర్మ భగవాన్ జయంత్యుత్సవాలు

హైదరాబాద్, సెప్టెంబర్ 18

బారీకమాన్ స్వర్ణకార సంఘం ఆర్యవైశ్య కాలికమాన్‌లోని హనిబవన్‌లో ఈ నెల 17న విశ్వకర్మ భగవాన్ జయంత్యుత్సవాలు జరుగుతాయి

ఆరోజు ఉదయం 9 గంటలకు పథాన పరివారు సత్యుడు శ్రీ పి రామ్‌బ్రహ్మం విశ్వకర్మ పతాకాన్ని ఆవిష్కరిస్తారు. శ్రీ వి. అంజయ్యాచారి హవనం పూజాది కార్యక్రమాలనిర్వహిస్తారు. స్వామి లింగస్వామి "మూలసంబంధం"పై ఉపన్యసిస్తారు

ఆరోజు తమతమ దుకాణాలు, వ్యాపారసంస్థలు మూసివేసి విశ్వకర్మ జయంత్యుత్సవాలలో పాలొనవలసిందిగా విశ్వబ్రాహ్మణులకు స్వర్ణకార సంఘం విజ్ఞప్తి చేసినది

ఎస్.పి.జి.హైస్కూలులో పొదుపు పథకం

సికిందరాబాద్, సెప్టెంబర్ 18

సికిందరాబాద్‌లోని ఎస్ పి జి. బాలుర ఉన్నత పాఠశాలలో 'ఐదవ సంవత్సరిక' పథకానికి జాతీయ పొదుపు ఉద్యమ సంస్థ ప్రాంతీయ డైరెక్టర్ శ్రీ ఎ. హెచ్. సిద్దికీ నేడు పారంభోత్సవం చేసారు.

హైదరాబాద్ నగరానికి చెందిన జిల్లా విద్యాశాఖాధికారి శ్రీశ్యామ్సుందర్ రామకృష్ణయ్య అధ్యక్షత వహించారు

పాఠశాల విద్యార్థులందరూ ఈ పథకంలో చేరారు. ఈ విద్యార్థులు మొత్తం 943 రూపాయలు పొదుపుచేసారు

విజయవాడలో కాలేజీ విద్యార్థులు తరగతుల బహిష్కరణ

విజయవాడ, సెప్టెంబర్ 18 (పిటిఐ)

డొనేషన్లు రద్దుచేయాలనీ, తమ సంస్థల ద్వారా సరసమైన ధరలకు పాఠ్య గ్రంథాలు నోటు పుస్తకాలు సరఫరా చేయాలనీ మొదలైన కోర్కెల సాధనకు విద్యార్థి పరిషత్ విజ్ఞప్తిపై నేడు ఇక్కడి ప్రభుత్వ కళాశాలల విద్యార్థులూ, ఇతర కాలేజీల విద్యార్థులూ తరగతులు బహిష్కరించారు

విజయవాడ సబ్‌కలక్టర్ ద్వారా ముఖ్యమంత్రికి వారు ఒక విజ్ఞాపన పత్రం పంపారు.

ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా విద్యార్థి పరిషత్ అధ్యర్యాన నిన్న నెలాఖరులో హర్తాళ్ జరిగింది.

360 రూపాయలలోపు నెలసరి ఆదాయంకలవారికిపంజాబ్‌లో ఉచితంగా నివేశన స్థలాలు

(ఆంధ్రభూమి విలేకరి)

విశాఖపట్టణం, సెప్టెంబర్ 18

విశాఖపట్టణం దాని పరిసర గ్రామాలలో జరిజన గృహవసతి కార్యక్రమం కింద నిర్మించే ఇండ్లు. హౌసింగ్ బోర్డు విశాఖ టౌన్ ప్లానింగ్ టిప్పు నిర్మించే ఇండ్లు పాలా బాగున్నాయని పంజాబ్ గృహవసతి శాఖ మంత్రి శ్రీమతి గురిందర్ ఇందర్ కౌల్ బార్ ఇక్కడ పత్రికా విలేకరులకు తెలిపారు శ్రీమతి బార్ కేరళ తమిళనాడు మహారాష్ట్ర ఆంధ్రప్రదేశ్‌లో అమలుజరుగుతున్న గృహ నిర్మాణ కార్యక్రమాలను పరిశీలించారు. మద్రాస్‌లో మురికి పేటలను నిర్మూలించి ఆరోగ్యప్రదమైనఇండను నిర్మించికట్టే కార్యక్రమాన్ని బాగాఅమలు జరుపుతున్నారని ఈ కాలనీలలో సంక్షేమ కేంద్రాలను ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేస్తుండటం విశేషమని అమె అభిప్రాయపడినారు

పంజాబ్‌లో ప్రభుత్వం గృహవసతి సమస్యను ఎలా పరిష్కరిస్తున్నది. అమె వివరించారు. పంజాబ్‌లో లక్ష ఇండ్లను నిర్మించే కార్యక్రమాన్ని చేపట్టారని మధ్యదాయ స్వల్పాదాయ గృహాలను కార్మిక గృహాలను నిర్మిస్తున్నారని నెలకు 360 రూపాయలలోపు వేతనంకల ఇండులేని వారికి వంద గజాల ప్లాట్‌ను ప్రభుత్వం ఉచితంగా ఇస్తున్నదని, ఈ పథకం కింద 3 లక్షల 25 వేల మంది నివేశన స్థలాలు పొందడానికి అర్హులని ఇప్పటివరకు ఒక లక్ష 75 వేల మందికి ఇండ్ల స్థలాలను ప్రభుత్వం ఇచ్చినదని పంజాబ్ గృహవసతి శాఖ మంత్రి పేర్కొన్నారు.

ఇండ్లు లేనివారికి స్థలాలు ఇవ్వడానికి గోడుమలు పండని భూములను ప్రభుత్వం ఎంపిక చేసి ఇస్తున్నదని ప్రభుత్వం ఇచ్చే ఈ ప్లాట్‌పై జీవిత భీమా సంస్థ ఇండ్లను నిర్మించి ఇచ్చే ఏర్పాటును పంజాబ్ ప్రభుత్వం చేసిందని ఇరువది సంవత్సరాలలో ఇండ నిర్మాణ రుణాన్ని చెల్లించవలసి ఉంటుందని శ్రీమతి బార్ వివరించారు.

పంజాబ్‌లో గ్రామాలలో పనిచేసే కార్మికులు కూడా రోజుకు ఎనిమిది రూపాయల

నగరంలోనేడు

సాయంత్రం 6 గంటలకు సచివాలయం ఎదుట విద్యార్థిణుల స్కూల్ ఆవరణలోని "కృష్ణమూర్తి సెంటర్"లో శ్రీ జిడు కృష్ణమూర్తి దేవరికాంధ్ర ప్రసంగం.

చలనచిత్ర కళాకారుల అభినందన సభ

హైదరాబాద్, సెప్టెంబర్ 18

ప్రభుత్వ అవార్డులు అందుకొన్న చలనచిత్ర కళాకారులకు గౌరవార్థం ఈ నెల 18వ తేదీన సాయంత్రం ఆంధ్రప్రదేశ్ సినీగాయక్స్ అసోసియేషన్ దిల్కుషాపల్లిలోని డాక్టర్ అంబేద్కర్ కళాశాల వద్ద అభినందన సభ జరుపుతుంది. కేంద్ర ఉపమంత్రి శ్రీ డి. వెంకటస్వామి ముఖ్య అతిథిగా పాల్గొంటారు.

మధుమేహ వ్యాధుల సంస్థ సభ్యుడుగా డాక్టర్ విగ్

హైదరాబాద్, సెప్టెంబర్ 18 (పి.టి.ఐ)

ఆసియ భారత మధుమేహ వ్యాధుల పరిశోధనా సంస్థలో సంస్థాపక సభ్యుడుగా నగరానికి చెందిన శ్రీ డాక్టర్ బి. ఎల్ విగ్ ఎన్నికయినారు

మధుమేహ వ్యాధి చికిత్సలో గణనీయమైన కృషిచేసి వ్యాధి గడిచిన 30 మందిని సంస్థకు సభ్యులుగా ఎన్నుకున్నారు.

నారాయణఖేడ్‌లో పోలీసు బలగం పెంచడానికి చర్యలు

నరసారెడ్డి, సెప్టెంబర్ 18

నారాయణఖేడ్ తాలూకాలో దొంగతనాలు కొట్లేటు దోపిడీలు పెచ్చుమీరుతున్నాయి కాబట్టి ఈ తాలూకాలో పోలీసు గస్తీని ఏర్పాట్లు పెంచడలచినట్టు జిల్లా కలెక్టర్ మహమ్మద్ మహమూద్ అలీ చెప్పారు.

పొరుగున ఉన్నమహారాష్ట్ర మనూరుల నుంచి నేరస్తుల ముఠాలు సరిహద్దు దాటి వచ్చి గ్రామాలలో ఉన్నపుడొంగతనాలు పోలీసు దోపిడీలు శాసనాగిస్తున్నారని శ్రీ మహమూద్ అలీ విలేకరులకు

నారాయణఖేడ్‌లో ఒక సర్కిల్, ఇన్‌స్పెక్టర్‌ను నియమించాలని కాంగ్రెస్ ఎమ్మెల్యే పోలీసు అవుట్ పోస్టులాయిని పోలీసు స్టేషన్ స్థాయిని పెంచాలని, ధన్నూరి గ్రామంలోకొత్తగా పోలీసుఅవుట్ పోస్టుఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరినట్టు జిల్లా కలెక్టర్ చెప్పారు.

కాశ్మీర్‌లో చమురు, సహజవాయు నిల్వలు

శ్రీనగర్, సెప్టెంబర్ 18 (పి టి ఐ)

కాశ్మీర్ లోయలో బిడ్డోట్ చమురు సహజవాయు లభించగలదని నిపుణులు నిరయించినట్టు పెట్రోలియమ్, రసాయనాల శాఖ మంత్రి బారూరా నేడు తెలిపారు

బాటిలో నాలుగు ప్రదేశాలలో 18 నెలలోగా తవ్వకం కార్యక్రమం పూర్తి అవుతుందనీ, ఆ బావులలో రోజుకు ఒక మిలియన్ క్యూబిక్ మీటర్ గ్యాస్ లభించగలదనీ అంచనా వేసానని అయన చెప్పారు

చమురు ఎంత లభించగలదనే విషయంలో అంచనాలు వేస్తున్నట్టు అయన చెప్పారు

360 రూపాయలలోపు నెలసరి ఆదాయంకలవారికిపంజాబ్‌లో ఉచితంగా నివేశన స్థలాలు

(ఆంధ్రభూమి విలేకరి)

విశాఖపట్టణం, సెప్టెంబర్ 18

విశాఖపట్టణం దాని పరిసర గ్రామాలలో జరిజన గృహవసతి కార్యక్రమం కింద నిర్మించే ఇండ్లు. హౌసింగ్ బోర్డు విశాఖ టౌన్ ప్లానింగ్ టిప్పు నిర్మించే ఇండ్లు బాగున్నాయని పంజాబ్ గృహవసతి శాఖ మంత్రి శ్రీమతి గురిందర్ ఇందర్ కౌల్ బార్ ఇక్కడ పత్రికా విలేకరులకు తెలిపారు శ్రీమతి బార్ కేరళ తమిళనాడు మహారాష్ట్ర ఆంధ్రప్రదేశ్‌లో అమలుజరుగుతున్న గృహ నిర్మాణ కార్యక్రమాలను పరిశీలించారు. మద్రాస్‌లో మురికి పేటలను నిర్మూలించి ఆరోగ్యప్రదమైనఇండను నిర్మించికట్టే కార్యక్రమాన్ని బాగాఅమలు జరుపుతున్నారని ఈ కాలనీలలో సంక్షేమ కేంద్రాలను ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేస్తుండటం విశేషమని అమె అభిప్రాయపడినారు

పంజాబ్‌లో ప్రభుత్వం గృహవసతి సమస్యను ఎలా పరిష్కరిస్తున్నది. అమె వివరించారు. పంజాబ్‌లో లక్ష ఇండ్లను నిర్మించే కార్యక్రమాన్ని చేపట్టారని మధ్యదాయ స్వల్పాదాయ గృహాలను కార్మిక గృహాలను నిర్మిస్తున్నారని నెలకు 360 రూపాయలలోపు వేతనంకల ఇండులేని వారికి వంద గజాల ప్లాట్‌ను ప్రభుత్వం ఉచితంగా ఇస్తున్నదని, ఈ పథకం కింద 3 లక్షల 25 వేల మంది నివేశన స్థలాలు పొందడానికి అర్హులని ఇప్పటివరకు ఒక లక్ష 75 వేల మందికి ఇండ్ల స్థలాలను ప్రభుత్వం ఇచ్చినదని పంజాబ్ గృహవసతి శాఖ మంత్రి పేర్కొన్నారు.

ఇండ్లు లేనివారికి స్థలాలు ఇవ్వడానికి గోడుమలు పండని భూములను ప్రభుత్వం ఎంపిక చేసి ఇస్తున్నదని ప్రభుత్వం ఇచ్చే ఈ ప్లాట్‌పై జీవిత భీమా సంస్థ ఇండ్లను నిర్మించి ఇచ్చే ఏర్పాటును పంజాబ్ ప్రభుత్వం చేసిందని ఇరువది సంవత్సరాలలో ఇండ నిర్మాణ రుణాన్ని చెల్లించవలసి ఉంటుందని శ్రీమతి బార్ వివరించారు.

పంజాబ్‌లో గ్రామాలలో పనిచేసే కార్మికులు కూడా రోజుకు ఎనిమిది రూపాయల కూలీని సంపాదిస్తారని అమె తెలిపారు. రాష్ట్ర కార్మిక మంత్రి ఎల్. లక్ష్మణదాసు కూడా అమె వెంట ఇక్కడికి వచ్చారు.

ప్రతిపక్ష కాంగ్రెస్ జనసంఘ్ సహకారంతో బలమైన ప్రతిపక్షం

లోక్‌దళ్ నాయకుడు బిజూపట్నాయక్ ప్రకటన

అహమ్మదాబాద్, సెప్టెంబర్ 18 (పి. టి. ఐ)

బీహార్‌లో శ్రీ జయ ప్రకాశ్ నారాయణ్ నాయకత్వంలో జరుగుతున్న ఉద్యమానికి భారతీయ లోక్‌దళ్ మద్దతుకలదని పార్టీ ఉపాధ్యక్షుడు శ్రీ బిజూపట్నాయక్ నేడిక్కడ చెప్పారు.

అధికార కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా బలమైన ప్రతిపక్షం ఏర్పడగలిగేట్లు ప్రతిపక్ష కాంగ్రెస్, జన సంఘ్ ల సహకారానికై ఆ పార్టీల నాయకులతో చర్చించనున్నట్టు అయన చెప్పారు.

హెబియస్ కార్పస్ దరఖాస్తుపై 18 నెలల తరువాత విచారణ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 18 (పి.టి.ఐ)

పశ్చిమ బెంగాల్‌కు చెందిన ఒక డిటెన్యూ సుమారు 18 నెలల కితం దాఖలుచేసిన హెబియస్‌కార్పస్ పిటిషన్‌ను సుప్రీం కోర్టులో నేడు తుది విచారణకు వచ్చినది డిటెన్యూను రెండు లోజుల కితమే విడుదల చేసారనే కారణంపై సుప్రీం కోర్టు యీ దరఖాస్తును కొట్టివేసినది..

దరఖాస్తుదారుని డిటెన్షన్‌లో పెట్టిన రెండు సంవత్సరాల తొమ్మిది నెలల పదిరోజుల అనంతరం ఈ నెల 11వ తేదీన పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం అతనిని విడుదల చేసినది. ఎలక్ట్రిక్ వైర్లు, రాగి తీగెలు దొంగిలించినందనే నేరంపై అతనిపై 1972 జనవరి 31వ తేదీన ఆంతరంగిక భద్రతా చట్టం క్రింద అరెస్టు చేసారు.

దరఖాస్తును కోర్టు నిన్ననే కొట్టివేసినది అయితే దరఖాస్తు దారుని తరపు న్యాయవాది తన వాదం వినకుండా కేసు కొట్టివేయడం అన్యాయమని వాదించగా కేసును నేడు విచారణకు స్వీకరించి కొట్టివేసారు.

లడఖ్‌ను కేంద్రప్రాంతం చేయాలని అభ్యర్థన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 18 (పి టి.ఐ)

లడఖ్‌ను కేంద్ర ప్రాంతంగా చేయాలని లడఖ్ నుండి లోక్‌సభకు ప్రాతినిధ్యం వహించే ఉపఎన్నికలో నేడు కోరారు.

పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ అఖిల లడఖ్ షెడ్యూల్డ్ ప్రాంతంగా పరిగణించాలని లడఖ్ ప్రజలను షెడ్యూల్ తగలవారిగా గుర్తించాలని ఇతర సామాజికపరమైన ప్రాంతాల విషయంలో కూడా ప్రభుత్వం ఈ విధంగానే వ్యవహరించిందని అన్నారు.

కాశ్మీర్ వ్యవస్థను పునర్నిర్మించాలనే అది పాయాలు వ్యక్తమవుతున్న దృష్ట్యా షేక్ అబ్దుల్లాతో లడఖ్ ప్రజల కోర్కెలను గురించి చర్చించామని షేక్ అబ్దుల్లా సూచించే ప్రాంతీయ స్వయంపాలనా హామీని తాము అంగీకరించడంలేదని కాశ్మీరు ప్రధాన మంత్రి ఇచ్చిన సత్యాన్ని ప్రతిపక్షాలు తప్పుపట్టాలని కుషక్ బాకులా అన్నారు. లడఖ్ జనాభా 2.3 లక్షలు.పదేళ్లు.

కాలేజీ యూనియన్ ఎన్నికల కొట్లాటల్లో 9 మందికి గాయాలు

భోపాల్, సెప్టెంబర్ 18 (పిటిఐ)

ఉక్కడికి 8 మైళ్ళదూరంలోని బీజపూర్‌లో కాలేజ్ యూనియన్ ఎన్నికల సందర్భంగా ఒక కాంగ్రెస్ ఎమ్ ఎల్ ఎ మద్దతుదార్లకూ, అనసూయా కార్యకర్తలకు మధ్య కొట్లాట జరిగింది అక్కడికి వచ్చిన పోలీసు దళాలను మట్టుపెట్టిన ఉద్రిక్తప్రజలు చేతికి గొడ్డళ్ళు కాలిలో కాలువలు జరిపారు. దుర్ఘటనలు ఎవ్వరూ గాయపడలేదు ఆనంతరం రుష్యులకు మాత్రం బుద్ధిగుడు పోలీసులను జనంలోని నలుగురికి గాయాలయినాయి.

క్రీడాభూమి

ఆసియా క్రీడోత్సవాలలో ఇండియాకు మరి నాలుగు పతకాలు

బెహరాన్, సెప్టెంబర్ 18 (పిటిఐ)

ఇక రెండు లోజులలో ముగియనున్న నేడన ఆసియా క్రీడోత్సవాలలో నేడు భారతదేశం మరి నాలుగు-ఒక రజత పతకం, మూడు కాంస్య పతకాలు గెలుచుకున

కొత్త డిజైను ఆభరణాలు
22 క్యారెట్ బంగారం
అమ్మకం, కొనుగోలు, మార్పిడి
సూరజ్ ఖాన్ అండ్ కంపెనీ
గుల్జార్ హౌజ్, హైదరాబాదు
ఫోన్: 42744
తోటి సంస్థ:
గణేష్ అండ్ కంపెనీ
ఆబిడ్ రోడ్ హైదరాబాదు
ఫోన్: 82861
(Khan & Sons)

సూపర్ బజార్
జంటనగరాల పౌరులకు హెచ్చరిక!
బాంబే మరియు సికింద్రాబాదులలోతాజా ఫ్రెష్ చికెన్ లభ్యమగును మాంసపు సికింద్రాబాదులో మాత్రమే లభ్యమగును
తాజా డ్రెస్డ్ చికెన్ కిలోఒకటికి రు. 8-50
ఎముకలతోమాంసం కిలోఒకటికి రు. 8-50
సెలవు రోజులుకూడా తెరచే వుంటుంది.
వేళలు ఉదయం 7-30 నుండి
సాయంత్రం 8-00 గంటలు

సౌత్ సెంట్రల్ రైల్వే
ప్రకటన నెం. 2/74-75
సికింద్రాబాద్ అన్‌రిజర్వ్‌డ్ గూడ్స్/పార్సిల్స్ ఆఫీసులో నోటీసుబోర్డులో ప్రకటింపబడిన జాబితా ప్రకారం యు.జి.పి/గూడ్స్ పార్సిల్ కార్యాలయంలో గల క్లయిము చెయ్యబడని మరియు ఎవరికీ చెందని గూడ్స్/పార్సిల్స్/వస్తువులను అనధికృత వ్యక్తులు తమ స్వంతమని చెప్పి తీసుకోవచ్చు. సెక్షన్ 451 మరియు 457లో వివరించిన సెప్టెంబర్ 28 మరియు 27వ తేదీలు గురువారం మరియు శుక్రవారాలలో ఉదయం 10 గంటలకు బహిరంగ వేలంలో అమ్మబడును. వేలం కుదే కింపబడిన వస్తువుల బిల్లుల వివరాలకు, బ్యాలెటి లేదా బ్యాలెటిలకు అడ్మినిస్ట్రేషన్ బాధ్యత వహించదు మరియు ఎవస్తువునైనా వేలం నుండి నిలిపివేయుటకు హక్కుగలదు అమ్మకానికి ఉద్దేశింపబడిన వస్తువులను 25.9.74వ తేదీ బుధవారం ఉదయం 11.00 నుండి 1.00 గంటలవరకు మరియు 2.00 నుండి 5.00 గంటలవరకు తనిఖీ చేసుకోవచ్చును.
చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంట్ (క్రయిమ్స్)
సికింద్రాబాదు.
(PUB: 203/74-75)

లైట్‌హౌసెస్ అండ్ లైట్ షిప్స్
డిపార్ట్‌మెంట్
కృష్ణాపట్నం లైట్‌హౌస్ సైట్‌కు సోలార్ బాటరీ మరియు సోలార్ ఎగిగేషను సరఫరా చేయుటకు డైరెక్టర్ ఆఫ్ లైట్‌హౌసెస్ అండ్ లైట్‌షిప్స్, 13519, ఫస్ట్ కాన్ స్ట్రీట్, సి ఐ టి. కాలనీ, మద్రాసు-4 వారు 30-9-74వ తేదీవరకు సీలువేయబడిన టెండర్లను ఆహ్వానిస్తున్నారు అనగా బిడ్ రు 1,78,000/- టెండరు ఫారాలను వీరి కార్యాలయమునుండిగాని లేదా జూనియర్ ఇంజనీరు, లైట్‌హౌసెస్ అండ్ లైట్ షిప్స్ డిపార్ట్‌మెంట్, లైట్‌హౌస్ కన్‌స్ట్రక్షన్ సెల్, కృష్ణాపట్నం, నెల్లూరు జిల్లా ఆంధ్ర నుండిగాని రు 5/- ఇను ప్రభుత్వ ట్రెజరీలో లేదా రిజర్వు బ్యాంకు బ్రాంచు పోస్టాఫీసు అకౌంట్ "126-పోర్ట్స్ లైట్ హౌసెస్ అండ్ షిప్పింగ్-బి-లైట్ హౌసెస్-అండ్ లైట్‌షిప్స్-జూనియర్ రిసీట్స్-మ్యాన్‌సర్కిల్" కు-చెల్లించి పొందవచ్చును టెండరులను దరఖాస్తులు పంపాలి వారాలకు 4.9.74 లేదా 11-9-74వ తేదీనాడు ఇండియన్ ట్రేడ్ జర్నల్‌లో మార్చడమైనది
(DAVP: 705 (14) 74)

3 రోజుల గొప్ప సేలం
అమ్మకం
మదీనా అవెన్యూహోటల్, మదీనా బిల్డింగ్‌లోపల
హైదరాబాదు, ఆంధ్రప్రదేశ్
16.9.74వ తేదీ బుధవారం
ఉదయం 10.30 గంటలకు
17.9.74వ తేదీ గురువారం
ఉదయం 10.30 గంటలకు
18.9.74వ తేదీ శుక్రవారం
మధ్యాహ్నం 12.00 గంటలకు
హైదరాబాదు పురాతన వస్తువులు నుండి సేకరించిన రత్నపు బొమ్మలు, అలంకారాలు, బాగా తయారైన, ఎలక్ట్రానిక్ వస్తువులు, పెయింగ్‌లు మరియు ఎలక్ట్రానిక్ పెద్ద మెషీనులు గృహోపకరణాలు వస్తువులను అనేకం వేలం చేయబడును ప్రతిరోజూ తప్పక పాల్గొనండి.
మహమ్మద్
మహబూబ్
కే.శ్రీ ఆక్షనీర్స్ అండ్ వాల్యూయర్స్, గవర్నమెంట్ లైసెన్స్ నెం. 22 లోపల అక్షనీర్ లైసెన్సు నెం. 4 & 5 & 7
(Khan & Sons)

ఎరువుల పంపిణీ ఘర్షణలో ఒకరిమృతి

మహబూబాబాద్, సెప్టెంబర్ 13

మహబూబాబాద్ తాలూకా బి బ్యూర్ గ్రామంలో రెండువర్గాల మధ్య జరిగిన సంఘర్షణ ఫలితంగా పోలంపల్లి కిషోరక్క అను 28 సంవత్సరాలవ్యక్తి తీవ్రంగా గాయపడి వరంగల్ మహాత్మాగాంధీ ఆస్పత్రిలో ఈనెల 9నాడు మరణించాడు.

ఈ ఘర్షణకు గ్రామంలో ఎరువుల పంపిణీ కారణమని ఇప్పటికు అందినసమాచారంవల్ల తెలుస్తోంది ఈసంఘటన ఈనెల 7నాడు జరిగింది.

వివిధతులుగా జీవిస్తున్న కొరందరూ పరారీలో ఉన్నారు.

మహబూబాబాద్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ సి. లక్ష్మయ్య అధ్వర్యాన జమ్మికుంట సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ యాదగిరి కేసును దర్యాప్తు చేస్తున్నారు.

ఇబ్రాహీంపట్నంలో భూదానపట్టాల పంపిణీ

ఇబ్రాహీంపట్నం, సెప్టెంబర్ 13

హైదరాబాద్ జిల్లాలోని ఇబ్రాహీంపట్నంలో కేంద్ర జిరిగేషన్‌శాఖ మాజీ మంత్రి శ్రీ కె ఎల్. రావు భూదాన గ్రామీణులకు పట్టాలు పంపిణీ చేశారు కాసనసిస్టుడు శ్రీ టాయిని జనంతరెడ్డి సభకు అధ్యక్షత వహించారు శ్రీ ఎస్ శంకరయ్య ప్రార్థనతో సభా కార్యక్రమం ప్రారంభమైనది స్థానిక సర్వోదయ మండలి అధ్యక్షుడు శ్రీ బి. రామారావు స్వాగతోపన్యాసము గావించారు. రాష్ట్ర భూదానోద్యమ అధ్యక్షుడు శ్రీ సి. వి జార పసంగినూ, పసుపుల 156మంది భూమిలేని పేదలకు 600 ఎకరాలభూమి పంపిణీ జరుగుచున్నదనియు, ఇంకా కొంత కాలము తరువాత మరి కొంతమంది భూమి లేని పేదలకికి పట్టాలు పంపిణీ చేస్తామని పకటించారు. భూదాన నిధులనుండి ఉన్నత విద్య, నీటివసతి మున్నగు స్థానిక పయోజనములకు 76 శాతం వెచ్చించనున్నట్లు ఆయన తెలిపారు. సమితి అధ్యక్షుడు శ్రీ జె వెంకటరెడ్డి తదితరులు ప్రసంగించారు. ఆహ్వాన సంఘాధ్యక్షుడు శ్రీ కె యాదగిరిరెడ్డి కృతజ్ఞతలు చెప్పారు.

అస్సామ్ మెయిలు పట్టాలుతప్పిన ఫలితంగా ఇద్దరి మరణం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 13 (పి టి ఐ)

సమనిహూర్ డివిజన్‌లోని కిలారియ సేవన్ సమీపంలో అస్సామ్ మెంగలోకు వెళ్లిన తొమ్మిది పెట్టెలు పట్టాలు తప్పిన ఫలితంగా ఇద్దరు మరణించారు. 10మంది గాయపడ్డారు

రబ్బరులకై బట్టల సోడా, సబ్బుల ఉత్పత్తికి ఫ్యాక్టరీ ప్రతిపాదన

సహకారమంత్రికి విజ్ఞాపన పత్రంలో సూచన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 13

రబ్బరుల కేంద్రసహకార సమాఖ్యను రిజిస్టరు చేయించి దాని ఉద్వర్గంలో బట్టల సోడాను, బట్టల సబ్బులను ఉత్పత్తిచేసే ఫ్యాక్టరీని ఏర్పాటు చేయడానికి ఆర్థిక సహాయాన్ని అవసరాలని కోరుతూ రాష్ట్ర సహకారమంత్రి శ్రీ బత్తిన సుబ్బారావుకు బుధవారం ఒక విజ్ఞాపన పత్రాన్ని పి సి సి పదాన కార్యదర్శి శ్రీ వగడ కోటయ్య అఖిలభారత రబ్బరుల సమాఖ్య అధ్యక్షులు వి. వెంకటేశ్వరు అందించారు.

రబ్బరుల సంఘాల సభ్యులకు ఒకొక్కరికి ప్రభుత్వం మంజూరు చేసిన రెండు వందల రూపాయల రుణం ఇతరులకు పంచబడలేదని ఆ మొత్తం శ్రీ పెద్దిరెడ్డి కొనుగోలుకు చాలదని ప్రభుత్వం రబ్బరుల కిచ్చే రుణం మొత్తాన్ని ఐదు వందల రూపాయలకు పెంచాలని ఈ విజ్ఞాపన పత్రంలో కోరారు.

సహకార మంత్రి రబ్బరులకు ఇచ్చే రుణం మొత్తాన్ని పెంచడానికి హామీ ఇచ్చారు

కోరుట్ల చేనేత సహకార సంఘం

కోరుట్ల, సెప్టెంబర్ 13

కోరుట్ల చేనేత సహకార సంఘానికి ఈ కిందివారు కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైనారు.

శ్రీయుతులు ఎక్కలదేవిలక్ష్మణ భాగవతార్ (అధ్యక్షుడు గజలింగంగారాం (ఉపాధ్యక్షుడు) గుడదమామయ్యరాజయ్య (కార్యదర్శి) బదాల నరసింహులు (కోశాధిపతి)

తాండవ ఆనకట్టకు బీటలు ఏర్పడలేదని దేవాదాయమంత్రిప్రకటన

(ఆంధ్రభూమి విలేకరి)

విశాఖపట్టణం, సెప్టెంబర్ 13

తాండవ రిజర్వాయర్ ఆనకట్ట పటిష్ఠంగానే ఉన్నది. దానికి ఎట్టి బీటలు ఏర్పడలేదని దేవాదాయశాఖ మంత్రి పొగాకూర్య నారాయణరాజు తెలిపారు. ఆయన అధికారులు ఇంజనీర్లవెంట తాండవ రిజర్వాయర్ ఆనకట్టను పరిశీలించి వచ్చారు.

బొంబాయి బ్యాంకులో లక్షరూపాయల చోరి

బొంబాయి సెప్టెంబర్ 13 (పి టి ఐ)

ఒక దొంగలముఠా సెంట్రల్ బొంబాయి లోని పరేలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నుండి లక్షరూపాయలు దోచుకొని పారిపోయారు

బాంచి మేనేజరు కథనం ప్రకారం ఆదుగురు పురుషులు సిన్న ఉదయం క్యాషియర్ కౌంటర్‌వద్దకువచ్చి బారిలో ఇదరు ముగ్గురు క్యాషియర్‌ను మాటల్లో పెట్టి కిమముగురు చేయిదాటాక తీసిన వారిలో ఒకడు దేశకందిన 100 రూపాయల నోట్లకట్టను తీసుకొని పారిపోయాడు.

బ్యాంకు సిబ్బంది అదిగమనించి ఆ వ్యక్తులను పట్టుకోవడానికి ప్రయత్నించగా నోటకట్టతో పారిపోయినవాడు మరొకరు తప్ప తక్కినవారందరు దొరికారు.

భారత యుద్ధనౌకలు ఇరాన్‌కు పయనం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 13

